Ammanudi
Telugu Monthly
Volume-1
Issue-6
Rs.20/-
August 2015
Tenali, A.P

1993-2013 నడుస్తున్న చరిత్ర

తెలుగుజాతి పత్రిక

అమ్మనుడి

ఆగస్టు 2015

కీ.శే.చలసాని ప్రసాద్

తెలుగు ఎన్నటికీ చావదు
సంస్కృతాన్నీ, ఆంగ్లాన్నీ
తట్టుకొని నిలిచింది.
ఇంకా ఎన్ని
ఆటుపోట్లయినా తట్టుకొనే
శక్తి తెలుగుకుంది.
సెంటిమెంటును
పక్కనపెట్టి శాస్త్రీయంగా
మనం ముందుకు సాగితే
తెలుగు భవిష్యత్తుకు
ఢోకా లేదు.

నాయకులారా!....మీ భాషను మార్చుకోండి...

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాష రక్షణ-అభివృద్ధికై ప్రభుత్వానికి ప్రతిపాదనలను ఇచ్చేందుకు మహాసభ

తెలుగు భాషాదినోత్సవం - గిడుగు రామ్మూర్తి జయంతి 29-ఆగస్టు-2015

ఆహ్వానం

తెలుగు రక్షణ - అభివృద్ధికై ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టాలు ఎన్నడూ సరిగా అమలు కాలేదు. నాటి ప్రభుత్వాల పట్టనితనం వల్ల అన్ని రంగాల్లో తెలుగు వినియోగం అట్టడుగు స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో 2012 ఆగస్టు 29 - తెలుగు భాషాదినోత్సవంనాడు మొదలుపెట్టి డిసెంబరు నెలాఖరు వరకు - నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు భాషోద్యమ సమాఖ్య పెద్ద ఎత్తున ఉద్యమం నడిపింది. ప్రభుత్వం ముందు 9 డిమాండ్లను పెట్టింది. వాటిలో మొదటిదైన 'తెలుగు భాష రక్షణ, అభివృద్ధికోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2013 డిసెంబరు 31న జీ.ఓ. ఎం.ఎస్. నెం.909 ప్రకారం సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో జతచేసి 'భాషా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేసింది. రాష్ట్రం విభజింపబడిన తరువాత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ భాషా సాంస్కృతిక మంత్రిత్వశాఖలేర్పడ్డాయి. అయితే ఏడాదికి పైగా గడచినా భాషా విధాన రూపకల్పన గానీ, కార్యక్రమ యోజన గానీ జరగలేదు.

తెలంగాణ విడిపోగా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌లో గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చైతన్యవంతమైన నాయకత్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాజధాని నిర్మాణం తదితర అత్యవసర విషయాల్లో తలమునకలుగా ఉన్నందున - ఈ శాఖ నిర్వహణకు అవసరమైన భాషావిధాన రూపకల్పన జరగలేదు. అందువల్ల తెలుగు రక్షణ, అభివృద్ధి విషయమై ప్రత్యేకించి ఎటువంటి నిర్మాణాత్మక చర్యలను ప్రభుత్వం చేపట్టలేకపోయింది.

నిజానికి, 2012 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం నాడు తెలుగు భాషోద్యమ సమాఖ్య దీక్షా శిబిరానికి గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా విచ్చేసి అన్ని డిమాండ్లకు పూర్తి మద్దతు పలికి, ఎన్నికల తరువాత ఏర్పడబోయే తమ ప్రభుత్వంలో వీటన్నింటిని అమలు చేస్తామని, తమ పార్టీ తెలుగుభాష, జాతి సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రకటించారు. ఇప్పుడు వారి ముఖ్యమంత్రిత్వంలో అన్ని రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్న సంగతి మనకు తెలిసిందే. అయితే పైన చెప్పినట్లు తెలుగుకోసం దృష్టి సారించవలసిన పని ఇంకా మొదలు కాలేదు. అందువల్ల ఇప్పుడు మరల ప్రధానమైన సమస్యలను, అంశాలను గౌ॥ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రివర్యులకూ తక్కిన పెద్దలందరికీ మరొకసారి విన్నవించదలచుకొన్నాము. ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాలా నిజమైన తెలుగు రాష్ట్రంగా తీర్చిదిద్దడంకోసం భాషను అభివృద్ధి చేసుకొనే విషయమై తగు ప్రతిపాదనలను మళ్లీ ప్రభుత్వం ముందు పెట్టాలని సమాఖ్య భావిస్తున్నది. ఇందుకోసం తెలుగు భాషోద్ధారకుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతి - తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా - ఆగస్టు 29న గుంటూరులో ఒక మహాసభను ఏర్పాటు చేస్తున్నాము.

ఈ మహాసభలో పాల్గొనగోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని, శాసనసభాపతి గౌ॥ డాక్టర్ కోడెల శివప్రసాద్‌గారిని, ఉప సభాపతి గౌ॥ శ్రీ మండలి బుద్ధప్రసాద్‌గారిని, భాషా సాంస్కృతిక శాఖ మంత్రి గౌ॥ శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారిని, వ్యవసాయ శాఖ మంత్రి గౌ॥ శ్రీ పత్తిపాటి పుల్లారావుగారిని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గౌ॥ శ్రీ రావెల కిశోర్ బాబుగారిని మరికొందరు ప్రముఖులను ఆహ్వానిస్తున్నాము.

మహాసభలో - విద్యారంగంలో, పరిపాలనారంగంలో తెలుగును పూర్తిగా అమలు చేయడంతోపాటు అన్ని రంగాల్లో తెలుగును వినియోగించేందుకు ఆధునిక భాషగా తెలుగును అభివృద్ధి చేయడం వంటి ప్రధానమైన అంశాలను పెద్దల దృష్టికి తెచ్చి వారి స్పందనను తెలుసుకొందాము. తగిన తీర్మానాలు చేసి ప్రభుత్వానికి సమగ్రమైన ప్రతిపాదనలను సమర్పిద్దాము.

వేదిక: శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం - పద్మావతీ కళ్యాణవేదిక, బృందావన్‌గార్డెన్స్, 5వ లైను, గుంటూరు-6.

29 ఆగస్టు 2015 ఉ.10గం. నుండి సా.6 గం.వరకు

ఈ మహాసభ నేటి తెలుగు భాషోద్యమ చరిత్రలో కీలకమైన మలుపు కానున్నది. కనుక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భాషోద్యమకారులు, రచయితలు, కళాకారులు, ఉపాధ్యాయులు ఈ సభలో పాల్గొనాలని కోరుతున్నాము. మన ప్రాణప్రదమైన మాతృభాషకోసం చేస్తున్న పోరాటంలో ఆసక్తి గల తెలుగు ప్రజలందరూ పాల్గొనాలని కోరుతున్నాము.

అందరికీ ఆహ్వానం : తెలుగు భాషోద్యమ సమాఖ్య, గుంటూరు-522 006.

డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు (కన్వీనర్. ఫోన్: 9393015584), డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు, మోదుగుల రవికృష్ణ - (కార్యనిర్వాహక మండలి).

తెలుగుజాతి పత్రిక

అమ్మనుడి

మాసపత్రిక

• నుడి • నాడు • నెనరు

సంపాదకుడు డా॥ సామల రమేష్‌బాబు

శాలివాహన శకం 1937 మన్మథ నామ సంవత్సర నిజ ఆషాఢమాసము *(కట్లాపి) బహుళ పాడ్యమి శనివారము నుండి శ్రావణ *(సెవ్వాపి) బహుళ విదియ సోమవారము వరకు

* కట్లాపి, సెవ్వాపి = తెలుగు నెలలు

చందా వివరాలు

		వ్యక్తులకు	సంస్థలకు	విదేశీయులకు
శాశ్వత చందా	:	రూ.5000	రూ.7500	--
6 సం॥	:	రూ.1000	రూ.1500	150 డాలర్లు
3 సం॥	:	రూ. 600	రూ.1000	75 డాలర్లు
1 సం॥	:	రూ. 240	రూ. 400	25 డాలర్లు

ఎం.ఓ. లేదా తెనాలిలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.ని **'అమ్మనుడి'** పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే దయచేసి అదనంగా రు.30 లు చేర్చి పంపండి.

ఆన్‌లైన్ ద్వారా చందాను పంపేవారు

'అమ్మనుడి'-యాక్సిస్ బ్యాంకు, తెనాలి శాఖకు పంపాలి.

AMMA NUDI - AXIS BANK, TENALI

అక్కౌంట్ నెం. **915020010550189**

IFSC Code : UTIB0000556

ఆన్‌లైన్‌లో చందాను పంపినవారు, ఆవెంటనే దయతో - చిరునామా, ఫోన్ నెం. తదితర వివరాలను, జాబుద్వారాగాని, ఫోన్ మెసేజి ద్వారాగాని తెలుపగలరు.

చందాలు పంపడం, దానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా

డా॥ సామల లక్ష్మణబాబు, ప్రచురణకర్త, 'అమ్మనుడి'
8-386, జీవక భవనం, అంగలకుదురు పోస్టు, **తెనాలి**
గుంటూరు జిల్లా - 522 211. ఫోన్ : 9440448244
ఇ-మెయిల్ : ammanudi@gmail.com

చందాదారులు కోరినట్లయితే ఆన్‌లైన్‌లో కూడా పత్రికను పంపగలము. ఇందుకోసం మీ మెయిల్ ఐడిని తప్పక తెలుపగలరు.

చందాదారులకు తప్పనిసరి సూచనలు

1. చందా కాలం ముగింపు తేదీ – పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
2. మీ చందా పూర్తయ్యేందుకు ఒక నెల ముందే దయచేసి మీ చందాను పంపించండి.
3. మీ ఇంటి నెంబరు, పోస్టాపీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తివివరాలు మీ చిరునామాలో తెలియపరచాలి. మీ ఫోన్ నెంబరును, వుంటే మీ మెయిల్ ఐడి ని తెలపాలి. మీ చిరునామా మారినట్లయితే వెంటనే తెలియజేయండి.

'నడుస్తున్నచరిత్ర' చందా ఉన్నవారికి సూచన

'అమ్మనుడి' పత్రిక ఇంతకు ముందున్న నడుస్తున్నచరిత్ర ఆశయాదర్శాలతో వస్తున్నదే. కానీ పత్రికను **'తెలుగుజాతి'** ట్రస్టు ప్రచురిస్తున్నది. అయినా, కొందరి విజ్ఞప్తి మేరకు నడుస్తున్నచరిత్రకు చందాలు మిగిలివున్న వారికి కూడా వారి చందా సొమ్ముకు సరిపడా **'అమ్మనుడి'** పత్రికను పంపించాలని తెలుగుజాతి ట్రస్టు నిర్ణయించింది. కనుక ప్రతివారికి వారి చందా సొమ్ము ఇప్పుడు **'అమ్మనుడి'** చందా వివరాల ప్రకారం ఎప్పటివరకూ సరిపోతుందో – పత్రికను పెట్టి పంపే కవరుపై చిరునామా పైన ముద్రించి వుంటుంది. దానిని చూచుకొని, దయచేసి సకాలంలో **'అమ్మనుడి'** చందాను పంపించి పత్రికకు మీ మద్దతును కొనసాగించ గోరుతున్నాము.

వెంటనే చందాలు పంపండి

అమ్మనుడి తొలి నాలుగు సంచికలను (మార్చి, ఏప్రిల్, మే, జూన్) నడుస్తున్న చరిత్ర చందా మిగిలి ఉన్నవారికి, అయిపోయిన వారికీ కూడా పంపించాము. ఇకపై చందా మిగిలిఉన్నవారికి, కొత్త చందాదారులకు మాత్రమే పంపగలము. పైన ఇచ్చిన సూచనను కొందరు గమనించి ఉండకపోవచ్చు. చూసినప్పటికీ పనుల వత్తిడిలో చందాసొమ్మును పంపించకపోయి ఉండవచ్చు. అటువంటివారు దయచేసి వెంటనే పత్రిక చందా పంపమని మనవి.

శాశ్వత చందాదారులకు మనవి

'నడుస్తున్నచరిత్ర'కు రు. 1000 లు చెల్లించి, శాశ్వత చందాదారులుగా చేరినవారు 'అమ్మనుడి' పత్రికకు శాశ్వతచందా రు.5000 లకు గాను రు.4000 లు మాత్రం పంపి కొత్తగా రశీదు పొంద ప్రార్థన. అలా చేయలేనివారికి ఏడాదిపాటు **'అమ్మనుడి'** పత్రికను పంపించగలం. అప్పటికీ చందాను కొనసాగించలేని వారికి పత్రికను పంపజాలమని మనవి చేస్తున్నాము. దయచేసి సహకరించగోరుతున్నాము.

విన్నపం

'నడుస్తున్నచరిత్ర' పత్రికను అనేకమందికి ఉచితంగా పంపిస్తుండేవారము. ఇకపై ఉచితప్రతులు పంపడం వీలుపడదు. పత్రిక కావలెనని కోరుకొనే వారందరూ చందాదారులుగా చేరవలసిందిగా కోరుతున్నాము. మీ మిత్రులను కూడా ప్రోత్సహించి, చందాదారులుగా చేర్చి పత్రికను శక్తివంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఇంతవరకు పత్రిక పరిచయం లేనివారు మాదిరిప్రతి (శాంపుల్‌కాపి) ని కోరినచో వారికి ఉచితంగా పంపగలము.

– ప్రచురణకర్త

'అమ్మనుడి' పత్రిక మీకు నచ్చితే,
దయచేసి వెంటనే చందాదారులుగా చేరండి.

చందా సొమ్మును

- మనియార్డర్ ద్వారా పంపవచ్చు.
- ఆన్‌లైన్‌లో పంపవచ్చు.
- బ్యాంకు డి.డి. / చెక్ పంపవచ్చు.

మీకు ఎలా వీలయితే అలా పంపించవచ్చు.
వివరాలు 4వపుటలో చూడండి.
ప్రతినెలా పోస్టులో పత్రికను పంపగలము.

'ప్రజలకు సులభముగా తెలిసేటట్లు మాతృభాషలో సమస్త శాస్త్రములు బోధించవలెను... భావము స్పష్టముగా తెలియవలెనంటే భాష సుపరిచితముగా ఉగ్గుపాలతో అలవడ్డ మాతృభాష అయి ఉండాలి.'' – ఇవీ గిడుగు రామమూర్తిగారు వందేళ్ల క్రిందట స్పష్టంగా చెప్పిన మాటలు....7

రచయితలకు సూచనలు

1. విభిన్న అంశాలపై వ్యాసాలను పంపవచ్చు. ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకుండా ఉండాలి. అన్నిరంగాలలో తెలుగువారి శ్రేయస్సుకు సంబంధించిన రచనలను పంపండి. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. అప్రజాస్వామిక రచనలను తీసుకోలేము. సరళమైన తెలుగులో వ్రాయాలి. 2. రచనలను యూనికోడ్‌లో గాని, అను ఫాంట్స్ లో గాని టైప్ చేసి లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి ammanudi@gmail.com కు పంపాలి. లేదా కొరియర్ / రిజిస్టర్డ్ / సాధారణ పోస్టులో పంపవచ్చు. 3. రచనతోపాటు రచన స్వంతమేనని, ఇతర పత్రికలకు గాని, ఇంటర్నెట్ పత్రికలకు గాని పంపలేదని, పరిశీలనలో లేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీపత్రం విధిగా, స్పష్టంగా వ్రాసి పంపాలి. పోస్టల్ చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము. 4. మాకు పంపే రచన నకలును మీ వద్ద ఉంచుకోండి. ప్రచురణకు ఎంపిక చేయని రచనలను తిప్పి పంపడం వీలుకాదు.

కథారచయితలకు, కవులకు విన్నపం

1. మాట్లాడుకొనే తెలుగులో వ్రాసిన కథల్ని **'నడుస్తున్న చరిత్ర'** ప్రచురించిన సంగతి చదువరులకు, రచయితలకు తెలిసిందే. ఈ సంప్రదాయాన్ని **'అమ్మనుడి'** పత్రిక కొనసాగిస్తుంది. పాత్రల సంభాషణలు తప్పనిసరిగా మీ ప్రాంతంలో మాట్లాడుకొనే తెలుగు తీరులో ఉండాలి. కథాచిత్రణ కూడా మీ తెలుగు తీరులోనే ఉంటే మంచిది. కఠినమైన సమాసాలను ఉపయోగించవద్దు. తేలికైన తెలుగు మాటలు కుదరకపోతే జనం వాడుకలోని ఇతర ప్రాంతాల తెలుగు మాటల్ని వ్రాయవచ్చు. తప్పనిసరి అయితే తప్ప ఏ ఇతర భాషల మాటలను ఉపయోగించవద్దు. ఈ సూచనలే కవితలకూ వర్తిస్తాయి.

2. **'అమ్మనుడి'**లో ప్రచురణకు తీసుకొనే కథలు, కవితలు తెలుగువారి సామాజిక, భాషాసంస్కృతుల వికాసానికి తోడ్పడేవిగా ఉండాలి.

3. ప్రతినెలా ఒకటి లేక రెండు కథలను మాత్రమే ప్రచురించగలం. ముద్రణలో 2 లేక 3 పుటలకు మించకుండా ఉండేవాటినే తొలి ఎంపికకు తీసుకుంటాము. కవితలు 20 నుంచి 30 వరుస (లైన్ల)లకు మించకూడదు. ప్రతినెలా 4 లేక 5 కవితలకు మించి పత్రికలో చోటుండదు.

లోపలి పుటలలో....

సంపాదక హృదయం: భాషావిధానం ఉంటేనే తెలుగు 7
పలుకుతీరు: నాయకులారా మీ భాషను .... **పులికొండ సుబ్బాచారి** 9
పుష్కరాలు: ప్రభుత్వ వైఫల్యాలు .... **సంకేపల్లి నాగేంద్రశర్మ** 13
మరచిపోతున్నాం-3 : 135 ఏళ్లకు వెలుగు చూసిన జయసింహుని పెదమద్దాలి... **ఈమని శివనాగిరెడ్డి, మొవ్వా శ్రీనివాసరెడ్డి** 17
తెలుగులెంక సూక్తులు : అభినవ తిక్కన తుమ్మల సీతారామమూర్తి .., **డా. ఆదిభైరవ నారాయణ** 20
చరిత్ర : తెలుగమ్మ ఒడిలో బౌద్ధం-6, ... **బొర్రా గోవర్ధన్** 21
వారసత్వం : తొలి అజంతా చిత్రం మనదే .... **డి.పి. అనూరాధ** 25
జనవాణి : 30
స్మృతి మంజూష : .. .. **ఆవంత్స సోమసుందర్** 31
మనసులో మాట : మాది మతంకాదు ధర్మం?! **వావిలాల సుబ్బారావు** 33
తెలుగు చదువులు : తెలంగాణా వాచకాల... .... బి.ఎస్. రాములు 35
వ్యక్తిత్వం : నిప్పుకు నివురు తొలగతున్నవేళ .... **దివికుమార్** 39
పిట్టచూపు :పాలనలో కనిపించని పారదర్శకత .... **చలసాని నరేంద్ర** 42
కొండరెడ్ల బతుకు కతలు: .... పల్లాల బొర్రంరెడ్డి 44
పుస్తక సమీక్ష మొ॥ 47

హిందుపురం కత ఒక ఎర్రోని కత **సడ్లపల్లె చిదంబరరెడ్డి**....... 27

కవితలు
రాగమాలిక.. : **మందరపు హైమవతి** (16)
బర్త్‌డేబాబు..: **డి. నటరాజ్** (19)
అక్షరయాత్ర..: **డా. ఎన్. గోపి** (20)
పాలకడలి-అమ్మనుడి: **కె.ఎస్. అన్నపూర్ణాదేవి** (30)
కడలికేక..: **డా.కత్తి పద్మారావు** (34)
పుడిసెడు నీళ్లీ: **గుర్రాల రమణయ్య** (43)

కైసేత: **అ. రాజ్యలక్ష్మి, శంకర్,** రేఖాచిత్రాలు: బాలి, జావేద్
పకపకలు: **సరసి** ఫొటోలు: తమ్మా శ్రీనివాసరెడ్డి

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

రచనలు, ఉత్తరప్రత్యుత్తరాలకు : డాక్టర్ సామల రమేష్‌బాబు, సంపాదకుడు, **అమ్మనుడి,**
జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-520004. e-mail : ammanudi@gmail.com
దూరవాణి: కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136*

రు.పదివేల చొప్పున విరాళమిచ్చిన తెలుగుజాతి ట్రస్టు 'ప్రోత్సాహకులకు' మప్పిదాలు.

శ్రీ జి.పి.ఎన్. గుప్తా

చెన్నై

చెన్నైలో పారిశ్రామికవేత్త. చాలాకాలంగా 'నడుస్తున్న చరిత్ర' చదువరులు. జంబో బ్యాగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, భారత వికాస పరిషత్ అన్నానగర్ శాఖకు అధ్యక్షులుగా, చెన్నైలోని డా॥ నల్లి కుప్పుస్వామి వివేకానంద విద్యాలయానికి, జూనియర్ కాలేజికి, శ్రీ గోరంట్ల రామలింగయ్య వివేకానంద విద్యాలయకు, శ్రీ కృష్ణా వివేకానంద విద్యాలయానికి ఉపాధ్యక్షులుగా వున్నారు.

శ్రీ ఎ.కె. జయచంద్రారెడ్డి

బెంగళూరు

చాలాకాలంగా 'నడుస్తున్న చరిత్ర' చదువరిగా వున్న ఎ.కె. జయచంద్రారెడ్డిగారు బెంగుళూరులోని తెలుగు విజ్ఞాన సమితి ప్రధాన కార్యదర్శిగా వుంటున్నారు. స్థానిక తెలుగు భాషా సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వుంటారు. ఇప్పుడు **అమ్మనుడి** పత్రికను ఇష్టపడి చదువుతున్నారు. వృత్తిరీత్యా వీరు బెంగుళూరులో ప్రముఖ ఆడిటర్.

కీ.శే. బి.స. బంగారయ్య గారి కుమార్తె బి.ఎ. శారామణి

నడుస్తున్న చరిత్రలో బి.స. బంగారయ్యగారి 'తెలుగా ఆంధ్రమా', 'నుడి-నానుడి' పుస్తకాలు ధారావాహికంగా ప్రచురించబడి సంచలనం కలిగించిన సంగతి చదువరులకు తెలిసిందే.

వారి కుమార్తె శారామణిగారు చిత్తూరుజిల్లా నాయుడుపేటలో ఎల్.ఐ.సి. ఉద్యోగిగా ఉన్నారు. ఆమె నడుస్తున్న చరిత్ర/ అమ్మనుడి పత్రికాభిమాని.

తెలుగుజాతి (ట్రస్టు) విన్నపం

'నడుస్తున్న చరిత్ర' ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, పొరుగు రాష్ట్రాల్లోనూ నివశిస్తున్న తెలుగువారి శ్రేయస్సుకు, తెలుగు భాషోద్యమ నిర్మాణానికి కృషి జరుగుతున్నది. దక్షిణ భారతదేశమంతటా చిక్కగా అల్లుకొని, మొత్తం దేశంలోనేకాక, అనేక ఇతర దేశాల్లో కూడా భాషా సాంస్కృతిక మూలాలను విస్తరించుకొనివున్న తెలుగుజాతిలో చైతన్యాన్ని పెంపొందించి, వారిలో సంఘీభావాన్ని, భావసమైక్యతను బలపరచవలసిన అక్కరను గుర్తించిన కొందరు కార్యకర్తలు ఈ దిశగా పనిచేస్తున్నారు. ఇందుకు తగ్గవిధంగా ఇంకా సమగ్రంగా, బలంగా ఒక పత్రికను, దానితోపాటు కొన్ని పుస్తకాలను ప్రచురించవలసిన అవసరం ఏర్పడింది. కొన్ని కార్యక్రమాల్ని కూడా చేపట్టవలసివుంది. ఇందుకోసం ఇప్పుడు 'తెలుగుజాతి' పేరిట ఒక ట్రస్టును రిజిస్ట్రేషన్ చేయించాము. (92/2014).

తెలుగువారు అన్ని రంగాల్లో ముందడుగు వేసేందుకు తోడ్పడటమే ఈ ట్రస్టు లక్ష్యం. తెలుగు 'అమ్మనుడి''గా కలిగినవారు ఎక్కడ నివసిస్తున్నా, వారి శ్రేయస్సు కోసం ఈ సంస్థ పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ, ఇతర దేశాల్లోనూ వున్న తెలుగు ప్రజలకోసం ట్రస్టు పనిచేస్తుంది.

'నడుస్తున్న చరిత్ర' 2013 అక్టోబర్‌తో నిలిచింది. దానిని మరింత సమగ్రంగా **'అమ్మనుడి'** పేరుతో పత్రిక ప్రచురణను మొదలుపెట్టాము. **2015** మార్చి నుండి ప్రతినెలా పత్రికను ప్రచురించుచున్నాము. పుస్తకాల ప్రచురణ కార్యక్రమంలో తొలుతగా స.వెం.రమేశ్ వ్యాసాల సంకలనం **'ఎల్లలు లేని తెలుగు'** విడుదల చేశాము. తక్కిన కార్యక్రమాలను కూడా కాలక్రమంలో చేపడతాము. ఈ ట్రస్టును బలమైన పునాదులతో, వనరులతో ఏర్పరచటానికి మీ అందరి చేయూత కావాలి. ట్రస్టు నిర్మాణంలో తోడ్పడాలని విన్నవిస్తున్నాము.

ప్రోత్సాహకులు	**రు.**	**10,000/-లు**
పోషకులు	**రు.**	**25,000/-లు**
విశిష్ట పోషకులు	**రు.**	**50,000/-లు**
రాజ పోషకులు	**రు.**	**1,00,000/-లు**

వీరి ఫొటోతో క్లుప్తంగా పరిచయాన్ని **'అమ్మనుడి'** పత్రికలో ప్రచురిస్తాము. వీరికి ప్రతినెలా పత్రికను, ట్రస్టు ప్రచురించే పుస్తకాలను ఉచితంగా పంపిస్తాము.

సొమ్మును చెక్ / డ్రాఫ్టుగా / ఆన్‌లైన్‌లో 'TELUGUJAATHI' పేర పంపాలి.

యాక్సిస్ బ్యాంక్, సికిందరాబాదు.

అక్కౌంట్ నెం. 914020020387880

I.F.C.Code : UTIB0000068

డా॥ సామల రమేష్‌బాబు,
మేనేజింగ్ ట్రస్టీ, 9848016136
పారుపల్లి కోదండరామయ్య, ట్రస్టీ, 9505298565
డా॥వెన్నిసెట్టి సింగారావు, ట్రస్టీ, 9393015584
స.వెం.రమేశ్ ట్రస్టీ, 8500548142
సామల లక్ష్మణబాబు, ట్రస్టీ, 9440448244

సంపుటి : 1 సంచిక : 6
అమ్మనుడి
ఆగస్టు 2015

సంపాదకీయం

‘భాషావిధానం’ ఉంటేనే తెలుగు రాష్ట్రాలకు మనుగడ

“ప్రజలకు సులభముగా తెలిసేట్లు మాతృభాషలో సమస్త శాస్త్రములు బోధించవలెను... భావము స్పష్టముగా తెలియవలెనంటే భాష సుపరిచితముగా ఉగ్గుపాలతో అలవడ్డ మాతృభాష అయి ఉండాలి.” – ఇవీ గిడుగు రామమూర్తిగారు వందేళ్ల క్రిందట స్పష్టంగా చెప్పిన మాటలు. ఇవే మాటల్ని చాలామంది నేతలు, మేధావులు చెప్పారు. మరి ఆవిధంగా మన మాతృభాష తెలుగును పెంపొందించుకోవటానికి అడ్డుపడుతున్నదేమిటి? రాజ్యం మనది. పాలనాధికారమూ మనదే. కావలసిన రాజ్యాంగ రక్షణలన్నీ ఉన్నాయి. మరి మనం ఎందుకు ఎదగలేకపోతున్నాము?

తెలుగు భాషకు ఆ శక్తి లేదా? జన సంఖ్యాపరంగా ప్రపంచంలో తొలి పది పెద్ద భాషల్లో ఒకటిగా, భారతదేశంలో మొదటి మూడు స్థానాల్లో ఉన్న తెలుగుకు ఆ శక్తి ఉందా? లేదా? శాస్త్రసాంకేతిక అంశాలతో సహా అన్ని విషయాలకూ సంబంధించిన జ్ఞానాన్ని నోటితోనూ, వ్రాతలోనూ వ్యక్తం చెయ్యగల సమర్థత మన భాషకుందని, అన్నివిధాలా అత్యంత సమర్థమైన భాష అనీ నాటి హాల్డేన్ నుంచి ఎందరో చెప్పారు. అక్కడక్కడా ఇటీవల జరుగుతున్న పరిశోధనా ఫలితాలు కూడా ఆమాటే చెప్తున్నాయి. తొలుత సంస్కృతాన్నీ తర్వాత ఇంగ్లీషునీ తట్టుకొని ఒక జీవద్భాషగా ప్రజల్లో ఉన్న తెలుగుకు (చలసాని ప్రసాద్ గారన్నట్లు) ఢోకా లేదు. నిజమే. ఇదే మాటను అక్కడక్కడా కొందరు పెద్దలు, మేధావులు అంటుంటారు. కీ.శే. చేకూరి రామారావుగారు ఇలాగే అనేవారు.

ఇక్కడ మనం గమనించవలసినదేమంటే– రాజులకాలంలో పండితుల ప్రతిభను తెలిపే సాహిత్య సృష్టికీ కొద్దిపాటి పాలనావసరాలకీ భాష పరిమితమైంది. కాని, అందరికీ విద్య అందవలసిన రోజులివి. విద్యకు పరిమితులు లేకుండా, వెయ్యి విధాలా వికసిస్తున్న కాలమిది. అన్ని రంగాల్లో అభివృద్ధికీ, విద్యకూ లంకె. కార్మికులు, కర్షకులనుండి శాస్త్రజ్ఞుల వరకు సమస్త విజ్ఞానాన్ని అందించేది విద్యే. ఈ విద్య ఏ భాషలో అందాలి అనేదే ఇక్కడ కీలకాంశం. వ్యాకరణమూ అర్థతాత్పర్యాలు విలక్షణాంశాలూ ప్రత్యేకంగా నేర్చుకోకుండా అతి సహజంగా ఒంటబట్టించుకోగల నుడి–అమ్మనుడి (మాతృభాష) మాత్రమే.

తెలిసిన భాషద్వారా తెలియని జ్ఞానాన్ని నేర్చుకోవాలి. ఇది శాస్త్రీయ, సహజ పద్ధతి. ఇందువల్ల విద్యార్థికి గల సహజ మేధోశక్తి వృథా కాకుండా ఉంటుంది. పరాయిభాష నేర్చుకోవడానికే తన శక్తిని వినియోగించవలసిన అక్కరను నివారించి తన అమ్మనుడి లోనే విద్యనభ్యసించడం మాత్రమే జ్ఞానార్జన సాధనం కావాలి.

కాని, ఇప్పుడు జరుగుతున్నదేమిటి! విద్యారంగాన్ని ఏలుతున్న ప్రయివేటు విద్యాసంస్థల్లో తెలుగు పిల్లవాడు మూడో ఏడునుండే ఇంగ్లీష్ నేర్చుకొనే పని ప్రారంభమవుతోంది. ఆ భాషతోపాటు తన సాంస్కృతిక వారసత్వానికి దూరమవుతున్నాడు. ఇంటిదగ్గర, ఇరుగుపొరుగుల్లో తను ఆడుకొనేది, పాడుకొనేది, ఊపిరి పీల్చేదీ అంతా తెలుగులోనే. బడికి వెళ్లి నేర్చుకోవలసింది పరాయిభాష. ఆ మీడియంలోనే చదువు సాగించేందుకు తప్ప ఇక ఎందుకూ పనికిరాని రీతిలో అతడి చదువు సాగుతంది. జి.ఒ. నెం.86(2003) పేరుకు ఉన్నా, తెలుగును 4వ తరగతినుండి మాత్రమేకొందరు నేర్పుతున్నారు. (ఉదా: మిషనరీస్కూళ్లు, సెంట్రల్ సిలబస్ స్కూళ్లు). ఈ విధంగా అతడికి జీవితంలో ఇంట్లో మాట్లాడుకోవడానికే తప్ప తన అమ్మనుడితో అక్కర ఏమీ లేకుండా పోతోంది.

తెలుగుభాష ఎంత గట్టిదైనా, శక్తిగలదే అయినా ఇక దాన్ని అన్ని రంగాల్లో వినియోగించడం ఎలా వీలు

సంపాదక హృదయం

అవుతుంది? క్రమక్రమంగా అన్నిచోట్లా దాని అవసరం తీరిపోతుంది. ఇప్పటికే ఆ లక్షణాలు బాగా కన్పిస్తున్నాయి. అక్కరలేని భాషను ఆధునికభాషగా రూపొందించే ప్రసక్తి రాదు కదా!

ఇదీ అసలు సమస్య. అందుకే ప్రభుత్వానికి ఒక భాషా విధానం కావాలి. 'భాషావిధానం' ఎందుకూ? అలాంటిది ప్రభుత్వాలకు ఉండాలా?' అని ప్రశ్నించిన వారు ఉన్నారు. అసలు భాషను రక్షించి పెంచే పని ప్రభుత్వాలదెలా అవుతుందని అంటున్న నేతలూ వున్నారు.

ఇప్పుడు కావలసినదేమిటంటే– తొలిదశలో తెలుగు రాష్ట్రాల్లో ప్రాథమిక విద్యామాధ్యమంగా మాతృభాషే ఉండాలని కట్టడి చెయ్యాలి. తెలుగు మాతృభాష కాని విద్యార్థులకు తెలుగును రెండవభాషగా తప్పనిసరి చెయ్యాలి. 3వతరగతి నుండి, కాదంటే మొదటినుండీ ఆంగ్లభాషను కొద్దికొద్దిగా నేర్పవచ్చు. 6వ తరగతినుండి తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగిస్తూ తెలుగు బోధనను పటిష్ఠం చెయ్యాలి. తర్వాత కళాశాల విద్యలో ఆపైన ఎంతవరకు చదువుకున్నా తెలుగు మాధ్యమంగాక ఆంగ్లమాధ్యమంలో ఉంటే తెలుగును ఒక సబ్జెక్టుగా కొనసాగించాలి.

ఇదే సమయంలో క్రమక్రమంగా ఉన్నత విద్యాబోధనకూ శాస్త్రసాంకేతిక విద్యాబోధనకూ తెలుగును సన్నద్ధం చెయ్యాలి. అందుకు తగ్గవిధంగా తెలుగు మూలాలపై ఆధారపడి పరిశోధన సాగించాలి. సంస్కృతం నుంచీ ఆంగ్లంనుంచీ ఇప్పటికే ఇమిడివున్న మాటలను కొనసాగిస్తూనే తేటతెలుగు మాటల కూర్పుతో భాషను సమగ్రంగా అభివృద్ధి పరిచే కృషి కావాలి. ఇదీ తెలుగు అభివృద్ధికి కావలసిన మౌలిక కృషి.

ఇక పరిపాలనలో అన్ని స్థాయిల్లో తెలుగుకు తొలిస్థానం ఉండాలి. చట్టాల నిర్మాణంలో కానివ్వండి, అమలుకు సంబంధించిన అన్ని దశల్లోనూ తెలుగే రాజ్యమేలాలి. అక్కర వున్న చోట రెండవస్థానంలో అది ఇంగ్లీషైనా, ఉర్దూ ఐనా, మరొకటైనా. న్యాయస్థానాల్లోగాని, ఇతరత్రా ప్రజలకు సంబంధించిన అన్ని సందర్భాల్లోనూ తెలుగుకు తొలి స్థానం ఉంటుందని స్పష్టంగా ప్రకటించాలి. ఇందుకు ఆదర్శంగా ముఖ్యమంత్రి కార్యాలయం చురుకుగా పని చేపట్టాలి.

తెలుగు భాషా పరిశోధన – అది ఏ అవసరాలకు తగినట్లయినా (కంప్యూటర్లతో సహా) అభివృద్ధి చేసుకోడానికి– పైన చెప్పినట్లు – తెలుగు మూలాలమీద– తెలుగు క్రియా పదాలు, తత్త్వశాస్త్రం మీద ఆధారపడాలి. అది కొత్తలో వింతగా ఉండవచ్చుగాని కాలక్రమంలో ప్రజలనోళ్లలో, పత్రికల్లోపడి ఆ మాటలు అనతికాలంలోనే తేలిగ్గా ప్రచారమౌతాయి.

ఇలాంటి మౌలికాంశాలపై స్పష్టతతో భాషా విధానాన్ని రెండు తెలుగు రాష్ట్రాలూ రూపొందించుకోవాలి. వాటిలో ఆ ప్రాంతాల, సామాజికవర్గాల ప్రత్యేకతలు స్పష్టంగా ప్రతిబింబించేటట్లు శ్రద్ధ వహించాలి. అదే ప్రజాస్వామ్య పద్ధతి. తెలుగును జీవద్భాషగా కాపాడుకోవాలంటే అన్ని వైవిధ్యాలను కలుపుకుంటూ ఎదగాలి. అందరూ చెప్పే 'ఇంక్లూజివ్ గ్రోత్' సూత్రం ఇదే.

భాషా విధానం లేకుండా భాషా రాష్ట్రాలెలా ఉంటాయి! ఏ ప్రాతిపదికన అవి భాషా రాష్ట్రాలుగా చెప్పుకొంటాయి? తమ రాష్ట్ర భాషను, తమ ప్రజల సాంస్కృతిక సంపదను మోసుకొచ్చే సాధనాన్ని తమ ప్రజలకు దూరంచేసి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తే అవి భాషా రాష్ట్రాలు ఎలా అవుతాయి?. భాషావిధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని ప్రభుత్వంపై న్యాయపరమైన వత్తిడి కూడా తెచ్చేందుకు అవకాశం ఉందేమో పెద్దలు పరిశీలించాలి. ఇదే సమయంలో రాజ్యాంగం గుర్తించిన భాషల రక్షణకు కేంద్ర ప్రభుత్వం చేసేదేమిటో, వారి భాషావిధానమేమిటోకూడా స్పష్టం కావాలి.

మళ్లీ హిందీని మననెత్తిన రుద్దడానికి, భారత సాంస్కృతిక ఏకత పేరుతో అవసరంలేని భాషాపదాలను దేశీయ భాషలనెత్తినరుద్దే ప్రయత్నాల్ని అడ్డుకొనే బాధ్యతకూడా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది.

తెలుగువారమంతా ఒకే రాష్ట్రంలో ఉండాలని కొందరు త్యాగాలతో కొందరు స్వార్థంతో విశాలరాష్ట్ర నిర్మాణం చేసారేగాని, తెలుగు భాషనేమాత్రం పట్టించుకోలేదు. ఆ తెలుగు ప్రజల సాంస్కృతిక ఐక్యతకూ ఎన్నడూ కృషి చెయ్యలేదు. ఇందువల్లే సోదరులు విడిపోవల్సివచ్చింది. కనుక తమ భాషా సంస్కృతుల ప్రత్యేకతలను కాపాడుకొంటూ ఎదగడానికైనా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ భాషావిధానాలను స్పష్టంగా ప్రకటించాలి.

30-7-2015

సామల రమేష్ బాబు

పలుకు తీరు

- ప్రొ. పులికొండ సుబ్బాచారి

నాయకులారా, మీ భాషను మార్చండి

గతంలో మహానాయకులు మహా వక్తలుగా ఉన్న సందర్భాలను గుర్తుకు తెచ్చుకుంటే. నెహ్రూగారి ప్రసంగం వస్తుందంటే జాతి మొత్తం రేడియో దగ్గర ఎదురు చూసేదట. పుచ్చలపల్లి సుందరయ్యగారి ఉపన్యాసం ఉంది అంటే ప్రజలు బండ్లు కట్టుకొని దగ్గరి ఊళ్లకు వెళ్ళి ఆయన ఉపన్యాసాలు వినేవారు. అలాంటి వారిని నేటి నాయకులు స్ఫూర్తిగా భావించాలి. నాయకులు మాట్లాడేభాష, వారి సంస్కారాన్ని విద్వత్తుని తెలుపుతుంది. వారి భాష వారికి శక్తినిస్తుంది అని గమనిస్తే... నాయకులూ, మీ భాషను మార్చండి. అది మీకు సహాయం చేస్తుంది. మిమ్మల్ని పెంచుతుంది.

భాష వినియోగం అనేది వ్యక్తికీ, వ్యక్తికీ మారుతుంటుంది.ఒకే ఇంట్లో ఒకే కుటుంబసభ్యులు మాట్లాడే భాషలో కూడా మార్పులు ఉండవచ్చు. ఇది శాస్త్రీయంగా అంగీకరించిందే. పదజాలం మారకపోయినా ఉచ్చారణ కాకువుల వినియోగం మారవచ్చు. ఒకే గ్రామంలో ఉన్నా వ్యక్తుల మధ్య వారి వృత్తి, కులం నేపథ్యాలను బట్టి భాష వినియోగంలో మార్పు ఉంటుంది. ప్రస్తుత సమాజంలో సాంప్రదాయికంగా వస్తున్న వృత్తులు కొన్ని అంతరించాయి. కొత్త వృత్తులు వచ్చాయి. వాటి నేపథ్యంలో భాషలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. ఆరుద్రగారు ఒకసారి మాట్లాడుతూ ఒక లాయర్ గుమాస్తాకి ప్రేమగీతం రాస్తే 'నువ్వంటేనే నాకు మోజు అందుకు రాసిస్తానే దస్తావేజు' అని రాయవలసి ఉంటుందని చెప్పారు. అంటే సినిమాలో పాత్రోచిత భాష వాడాలని ఇక్కడి సూచన. వ్యక్తులు మాట్లాడే భాష వారి వారి వృత్తి నేపథ్యాలతోనే ఉంటుందని చెప్పక చెప్పారు. ఇక సమాజంలో ఆయా వ్యక్తులు వారి వృత్తి నేపథ్యాలనుండే ఈ ఆధునిక యుగంలో కూడా మాట్లాడుతున్నారన్నది సత్యం. మన సమాజంలో రాజకీయ నాయకులు అనేవారు ప్రజాస్వామ్య యుగంలో ఏర్పడిన ఒక సామాజిక వర్గం. దీనికై ఇది ప్రత్యేక వర్గంగా ఏర్పడింది. రాజకీయాలలో ఉండడం. పార్టీ రాజకీయాలలో వివిధ స్థాయిలలో పనిచేయడం అన్నది నేటికి ఒక వృత్తి ధర్మంగా మారింది. కొందరు నాయకులు నాకు రాజకీయ విద్య నేర్పిన గురువు ఫలానా నాయకుడు అని కంఠోక్తిగా చెప్పడం మనం చూస్తున్నాము. ఇది నేడు ఒక వృత్తి రూపాన్ని పొందింది అని చెప్పడానికి చాలా సాక్ష్యాలు చూపవచ్చు. పార్టీలు వేరైనా వారి ప్రకార్యాలు ఒకటే. వారు మాట్లాడే భాషలో పార్టీలకతీతంగా సామ్యం ఉంది. వారు మాట్లాడే భాషలోని స్థితిగతులు, ఎత్తుపల్లాలు, గతుకుల గురించి ఉద్దేశించిందీ వ్యాసం.

మిగతా వృత్తుల వారికి లాగే రాజకీయ నాయకులకు ఒక భాష వినియోగంలో ప్రాచుర్యంలో ఉంది అని చెప్పుకున్నాము. వక్తృత్వం అనే ఒక ప్రత్యేకమైన కళ. ఈ కళ అవసరం రాజకీయనాయకులకు ఉన్నంతగా మరొకరికి ఉండదు. అమెరికాలో అధ్యక్షుని ఎంపిక చాలా అంశాలమీద ఆధారపడి ఉంటుంది నిజమే, కాని అక్కడ వక్తృత్వం అనే అంశం కూడా చాలా ప్రాధాన్యం వహిస్తుంది. ఎంత మంచి పరిపాలకుడు అయినా, అక్కడ అతను మంచి వక్త కాకపోతే, ప్రజల మధ్య తన ప్రత్యర్థికి పక్కన నిలబడి అతను చేసే ప్రతిపాదనలను ప్రతిభావంతంగా తిప్పికొట్టి తన ప్రతిపాదనలు చాలా మంచివి అని పటిష్ఠమైన భాషతో ప్రజలని మెప్పించవలసి ఉంటుంది. అలా కాని పక్షంలో అమెరికా అధ్యక్ష పదవికి ఎంపిక కావడం కష్టం. దాదాపు 99 శాతం అమెరికా అధ్యక్షులు మంచి వక్తలుగా ఉండడం జగమెరిగిన సత్యం. మన దేశంలో కూడా రాజకీయ నాయకులు మంచి వక్తలు అయినవారు బాగా రాణిస్తూ ఉండడాన్ని గమనించవచ్చు. వక్తలు కానివారు కూడా ఎన్నికలలో పరిపాలనలో బాగా రాణించారు అనేది కూడా సత్యమే. కాని మంచి ప్రతిభావంతుడైన నాయకుడికి మంచి వక్తృత్వం ఉండడం అనేది అదనపు ఆకర్షణ గుణం కూడా. నా చిన్నతనంలో ఒక పెద్దాయన చెప్పగా విన్నాను. ఎన్టీఆర్ ఇంకా రాజకీయాలలోకి రాకముందు, అదీ నీలం సంజీవరెడ్డిగారు పదవిలో ఉన్న కాలంలో ఒకసారి తుఫాను బాధితులకోసం విరాళాలు సేకరించే కార్యక్రమంలో ఒక వేదిక మీద ఎన్టీఆర్ ఉపన్యాసం చేశారట. అది విన్న సంజీవరెడ్డిగారు ఆయన వక్తృత్వానికి ఆశ్చర్యపడి ఈయన రాజకీయాలలోకి వస్తే మేం ఎవరం ఇతనికి పోటీగా నిలవలేం అని అన్నారట. పెద్దవారి మాట నిజంగానే నిజం అయింది. ఎన్టీఆర్ రాజకీయ పార్టీ పెట్టిన తర్వాత ఆయనకు అఖండ విజయం అత్యంత ప్రజాదరణ కలగడానికి కారణం ఆయనకున్న సినిమా ఆకర్షణ ఒక్కటే కాదు దానికి ఆయనకున్న వక్తృత్వ పటిమ కూడా అని కచ్చితంగా చెప్పవచ్చు. ఆనాటి రాజకీయ వృత్తిలో ప్రాచుర్యంలో ఉన్న పడికట్టు ఉపన్యాసాలకు అది పూర్తిగా భిన్నంగా ఉండేది. తెలుగు రాజకీయాలలో ఆనాటి నుండి నేటి వరకు చాలా మంచి వక్తలున్నారు. అంతేకాదు మంచి వక్తలు కానివారు కూడా చాలా మంచి విజయాలు సాధించారు. అది నిజమే దానికి వేరే కారణాలు ఉంటాయి.

నాయకుల భాషలో కొన్ని నిర్మాణాలను విధానాలను గమనించవచ్చు. కొన్ని అనాదిగా వస్తున్నాయి. కొన్ని ఇటీవలి కాలంలో అంటే దృశ్యమాధ్యమాలు బాగా ప్రబలిన తర్వాత వ్యాప్తిలోకి వచ్చినవి ఉన్నాయి. నాయకుల భాషలో నాటికి నేటికి విరివిగా వినియోగించే మాట - 'యొక్క' అనే మాట. ఇది వాడి వాడి అరిగి అరిగి ఉన్న పదం. ఆ యొక్క ఈ యొక్క అనే ప్రయోగాలు చేయని నాయకుడు ఉన్నాడా అనేది చూడాలి. అంతేకాదు మీడియా రిపోర్టర్లకు కూడా ఇది పాకింది. అసలు వాక్యంలో మరొక భాగం లేకుండానే 'ఆయొక్క ఆః ఆః...' అని అని తర్వాత అర్థోక్తిలో వాక్యాన్ని ముగించడం చేస్తున్నవారు కూడా ఉన్నారు. 'ఆయొక్క సందర్భంలో' ఇలా కొన్ని వందల ఉదాహరణలని చూపవచ్చు. ఈ పదాన్ని ఒక మోతాదులో వినియోగించేవారు ఉన్నారు. అంతేకాదు. ప్రతి వాక్యానికి ఒక పడికట్టులాగా లేదా రాజకీయ నాయకులు ఇలా మాట్లాడాలి అనే స్థిరమైన భావంతో దీన్ని

చాలా విరివిగా వినియోగించిన నాయకులు అప్పుడూ ఇప్పుడూ చాలామంది ఉన్నారు. నిజానికి 'యొక్క' అనే షష్ఠీ విభక్తి ప్రత్యయం ఉపన్యాస భాషలోనే కాదు. అంటే మౌఖికంగానే సంప్రదాయంలోనే కాక లేఖన విధానంలో కూడా వ్యర్థపదం. దీని అవసరం లేకుండా దాని అర్థం వచ్చిన తర్వాత కూడా అధికంగా ప్రయోగంలో మిగిలిపోతున్న మాట. ఈ పదాన్నితీసి వేసి వాక్యాన్ని పలికినా కూడా అర్థంలో ఏమాత్రం మార్పు రాదు. ఛందో నిర్మాణాలలో కూడా ఇది వ్యర్థ పదంగా మిగిలింది. ఒక ప్రత్యయానికి బదులు మరొక ప్రత్యయాన్ని ఎలా వాడవచ్చో కూడా వ్యాకరణాలు చాలా వివరంగా ప్రస్తావించాయి. నాయకులు తమ భాషలో మార్పు తెచ్చుకొని పటిష్ఠంగా ప్రామాణికంగా చేయదలచుకుంటే ఈ 'యొక్క' ని వదిలివేయవచ్చు. దీనివల్ల వారికి ఏ ఇబ్బందీ లేదు.

అవసరం లేని 'గత' :

నాయకుల భాషలో నేటికాలంలో బాగా వినియోగంలో ఉన్న మాట 'గత' అనేది. ***గతము*** అనే పదంలో ప్రత్యయం పోగా మిగిలిపోయిన సంస్కృత పదం ఇది. చాలా సందర్భాలలో ఇది ఇతర పదాలతో కలిసి సమాసంగా వినియోగంలో ఉంటుంది. గత సంవత్సరం, గతకాలం అనే సమాసాలలో సరిగ్గా ఇది వినియుక్తం అయింది. ఇది ఎక్కువగా లిఖిత భాషలో వినియోగించే పదం. ఇది వ్యక్తుల్లో ఇండ్లలో సాధారణంగా వినియోగంలో ఉండదు. కొంతమంది దానిపైనశ్రద్ధతో చెబితే తప్ప దీనికి ఉనికి లేదు. 'గత సంవత్సరం' అనే మాటకన్నా 'పోయిన ఏడాది' అనే తెలుగు అభివ్యక్తినే తెలుగు వారు బాగా వినియోగిస్తారు. నేను నా జానపద పరిశోధనలలో భాగంగా గడచిన ఇరవై పాతిక సంవత్సరాలుగా వేరు వేరు జిల్లాల్లో వందల గ్రామాలలో పర్యటించాను. నేటికీ 'సంవత్సరం' అనే పదం కన్నా 'ఏడాది' అనే తెలుగు పదమే ఇంకా ఎక్కువగా ప్రజల వినియోగంలో ఉంది. 'పోయిన ఏడాది', 'ఏడాది కింద', 'చాలా ఏళ్ళక్రితం' అనే విధమైన అభివ్యక్తులు ఎక్కువగా ఉన్నాయి. నాయకుల వినియోగంలో కూడ ఈ పదం చాలా విస్తృతంగానే వినియోగంలో ఉంది. సమస్య దీనితో కాదు. కాని దీన్ని తెలుగు పదాలతో కలిపి సమాసంగా చేసి వినియోగిస్తున్నారు. సంస్కృత పదాలతో తెలుగు పదాలు కలిపి సమాజం చేయడం గురించి వ్యాకరణంలో చాలా చర్చ జరిగింది. వైరి సమాజాలు దుష్ట సమాసాల గురించి చాలా చర్చ ఉంది. తిరిగి అది ఇక్కడ అవసరం లేదు. కాని నాయకుల భాషలో మీడియా ప్రతినిధుల భాషలో ఎంత విరివిగా ఉందో చూడండి. 'గత సంవత్సరం', 'గత నెల్లో ఇది జరిగింది'. 'గత కొన్నిరోజులుగా' 'గత కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ అన్యాయాన్ని దీన్ని ఖండిస్తున్నాము'. 'గత మూడు రోజులుగా' 'గత రెండు రోజులుగా', 'గత కొంతకాలంగా' ఇలా చాలా ప్రయోగాలు నాయకుల భాషలో బాగా వినపడుతున్నాయి. ఒకరిని చూసి ఒకరు కొత్తగా ఈ రంగంలోనికి వచ్చేవారు కూడా రాజకీయంలో ఉంటే ఇలాగే మాట్లాడాలి కావచ్చు అని ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నారు. మీడియా ప్రతినిధులు వార్తలను దూరంనుండి అందించేవారు చాలా విరివిగా ఈ ప్రయోగాలను చేస్తున్నారు. కాని ఈ ప్రయోగాలు గ్రామాలలో సాధారణ ప్రజలు చేయడంలేదు. తెలుగు వారి వినియోగంలో సాధారణ వ్యవహారంలో ఇవి లేవు. వీటిలో ఉన్న సమస్య ఏమంటే గత అనే సంస్కృత పదంతో తెలుగు పదాలను కలిపి చేసిన దుష్టసమాసాలుగా వీటిని సాంప్రదాయికంగా పరిగణిస్తారు. సంస్కృత పదాలు తెలుగు పదాలు కలిపి వైరిసమాసాలు చేయకూడదని నియమం ఇక్కడ చెప్పడంకాదు కాని వైరిసమాసాలు అంటే అన్యభాషా పదాలు కలిపి సమాసాలు చేయడం కూడా చాలా విరివిగా ప్రజల వ్యవహారంలో జరుగుతూ ఉంది. ఇది ఒక సహజమైన పద్ధతిలో జరుగుతూ ఉంది. చాలా వైరి సమాసాలు వినడానికి చాలా సొంపుగా ఉంటాయి. బోరుబావి అనే మాట చూడండి. ఇంగ్లీషు తెలుగు మాటలతో కూడిన సమాసమైనా వినడానికి బాగా ఉంది. బోర్‌వెల్ అనేమాట చదువుకున్న వారిలో వినియోగంలో ఉన్నాకూడా సాధారణ వ్యవహారంలో బోరుబావి అనే మాట బాగా వినియోగంలో ఉంది. కాని పైన చెప్పిన ప్రయోగాలన్నీ వినసొంపుగా ఉండేవికావు. ఇక్కడ నాయకులు తమ భాష పట్ల కొంత శ్రద్ధ చూపితే వీటిని మరింత బాగా చెప్పవచ్చు. 'గత మూడు రోజులుగా', 'గత కొంతకాలంగా' 'గత రెండు నెలలుగా జరుగుతూ ఉంది'. ఈ ప్రయోగాలు అన్నింటిని చూడండి. వీటిలో 'గత' అనే మాటను తీసివేసినా ఇవి చాలా అర్థవంతంగానే ఉంటాయి. 'గత కొంతకాలంగా' అని అనకుండా 'కొంతకాలంగా' అన్నా అదే అర్థం వస్తుంది. గత రెండు నెలలుగా, గత మూడు రోజులుగా, గత రెండు నెలలుగా ఈ అన్ని ప్రయోగాలలో గత అన్న మాటను తీసివేసినా ఆ వాక్యాలు అదే అర్థాన్ని ఇస్తాయి. ఇలా కాకుండా ఇక్కడ అన్ని వాక్యాలలో గత అనే పదానికి బదులు పోయిన అనే తెలుగు పదాన్ని వినియోగించి మాట్లాడవచ్చు. సాధారణంగా ప్రజల వ్యవహారంలో పోయిన ఏడాది, పోయిన నెలలో అని చెప్పవచ్చు. అలాగే గడచిన అనే మాటని కూడా వీటికి బదులుగా వాడవచ్చు. గడచిన రెండురోజుల్లో, గడచిన రెండు నెలలుగా, – గడచిన ఏడాది ఇలాంటి ప్రయోగాలు చేయవచ్చు. ఇలాంటి అన్ని సందర్భాలలో **గత అనే సంస్కృత పదం బదులు గడచిన అనే ప్రయోగం చాలా బాగుంటుంది**. తమ భాష పట్ల శ్రద్ధ చూపదలుచుకున్న నాయకులు దీన్ని గమనించవచ్చు.

ఎందుకీ జరుగుడు:

నాయకుల భాషలో, మీడియా ప్రతినిధుల భాషలో కూడా చాలా విపరీతంగా అదొక ఫాషన్‌లాగా మారి వాడుతున్న పదం **'జరగడం'**.ఈ 'జరుగు' అనే మాట వాడుకలోనికి ఎలా వచ్చిందో ఎందుకు వ్యాపించిందో వివరంగా విచారించాలి. ఒక నాయకుడు టి.వి. ఛానల్‌కోసం విజృంభించి మాట్లాడుతున్నాడు. గమనించండి. 'నేను మార్నింగ్ ఫ్లైట్‌కి రావడం జరిగింది. నాకు నిరసన చెప్పడానికి అక్కడికి వచ్చిన (ఫలానా పార్టీ) కార్యకర్తలు ఇంగిత జ్ఞానాన్ని మర్చిపోవడం జరిగింది. నాపైన కోడిగుడ్లు విసరడం జరిగింది. దాన్ని నేను అక్కడికక్కడే ఖండించడం జరిగింది. ఇది శవ రాజకీయం అనికూడా చెప్పడం జరిగింది. అక్కడి రైతు ఆత్మహత్య చేసుకోవడానికి నాకు గాని మా పార్టీకి కాని ఏం సంబంధం లేదని కూడా నేను గట్టిగా చెప్పడం జరిగింది. అక్కడి రైతు ఆత్మహత్య కుటుంబ కలహాల కారణంగా జరిగిందని అక్కడివాళ్లే చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని నేను మానాయకుడికి తెలియజేయడం జరిగింది. ఆయన కూడా ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవడం కూడా జరిగింది...." ఇలా సాగిపోతూ ఉంది ఈ విధమైన ప్రసంగం. మామూలుగా నాయకులు మీడియా ముందు మాట్లాడే సందర్భంలో మైకు దగ్గరకు రాగానే అప్పటిదాకా మామూలుగా ఉండే వారి భాష, చాలా లాంఛనరూపం అవుతుంది. బిగుసుకుపోయి పడికట్టు విధానానికి మారుతుంది. కాని ఇటీవల నాయకులు మామూలుగా ఇంటి దగ్గర మాట్లాడేటప్పుడు, స్నేహితులతో మాట్లాడేటప్పుడు కూడా ఇదేవిధంగా మాట్లాడటాన్ని గమనించవచ్చు.

ఇంకొక నాయకురాలు మాట్లాడుతూ ఉంది గమనిద్దాం. 'నేను మాట్లాడేటప్పుడు ఏమన్నా తప్పు మాట్లాడటం జరిగిందా, అతన్నేమైనా తిట్టడం జరిగిందా. ఎందుకతను నా గురించి దుర్భాషలాడడం జరిగింది అని నేను అడుగుతున్నాను. ఆడవాళ్ళ వ్యక్తిగత విషయాలు అతనికి ఎందుకు అని నేను ప్రశ్నించడం జరుగుతూ ఉంది ఇప్పుడు. నేను ఎలా మేకప్ వేసుకుంటే

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Ammanudi+August+2015

* * *